

జాబ్ నోటిఫికేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

జాబ్ నోటిఫికేషన్లు ఇవ్వని మీకు, మద్యం వ్యాపారానికి మాత్రం ఇంత తొందర ఎందుకు? అని ప్రశ్నించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడం కంటే.. మద్యం అమ్మకాలపైనే ప్రభుత్వానికి ఎక్కువ శ్రద్ధా? అని మండిపడ్డారు. యువత డిగ్రీలు, పీజీలు పూర్తిచేసి, ఉద్యోగాల కోసం ఎదురు చూస్తుంటే, ప్రభుత్వం మద్యం షాపులు పెంచి, బ్రాండ్లు పెంచి, డబ్బు వసూలుచేయాలని చూస్తోందని ఆరోపించారు. సమయానికి యువతకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వలేని ఈ చేతగాని సర్కారు.. మద్యం షాపులకు, బ్రాండ్లకు మాత్రం నోటిఫికేషన్ ఇస్తున్నదని విమర్శించారు. 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు మోసం, ఫీజు రీయింబర్స్‌మెంట్ మోసం, రాజీవ్ యువ వికాసం.. వికసించక ముందే వాడిపోయింది, మేనిఫెస్టోలో చెప్పిన హామీలకు గతి లేకుండా పోయింది, రేవంత్ పగ.. యువత దగ అన్నట్లుగా తయారైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబ్ నోటిఫికేషన్లు నిల్.. లిక్కర్ నోటిఫికేషన్లు ఫుల్.. ఇదేనా రేవంత్ రెడ్డి మీరు చెప్పిన ప్రజా పాలన? అని హరీష్ రావు ప్రశ్నించారు.

కోడిగుడ్ల ధరలు ₹

హోల్‌సేల్ - నెక్/రిటైల్ - 5.60

హైదరాబాద్	500-00
వరంగల్	502-00

డజను గుడ్లు రూ.75-00

LOST

I, Cherukuri Ramoji Rao, S/o. Rajani Babu Cherukuri, R/o. H.No.5-6-521/2, Pragathinagar, Phulong, Nizamabad-503001, T.S. I Lost/Misplaced Original Passport No.P3802278, while my house renovation at Pragathi Nagar, Nizamabad on 10-07-2026. if anybody found please Contact:+919392013939

CHANGE OF NAME

I, G RAM KUMAR S/O GANGULA BALAIAH R/o H. No: 17-264/1, VALLABHAIPATEL NAGAR, QUTUBULLAPUR (M), MEDCHAL-MALKAJGIRI (D) TELANGANA My son name was wrongly occurred in Aadhar card as G VARSHITH YADAV, Age: 11 Years, D.O.B. 07/07/2014, STUDENT, Aadhar No. 5599 7860 2845, Shall henceforth be known as GANGULA SATHVIK, for the future purpose

మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్

O/o. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, బోడుప్పల్ సర్కిల్-10, బంగారు మైసమ్మ టెంపుల్ దగ్గర, బోడుప్పల్-500092.ఇ-మెయిల్:eecircle10.mmc@gmail.com

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

టెండర్ ప్రకటన నం.20/EE/Boduppal Circle-10/MMC/Tenders/2026-27, తేది : 24-08-2026 బోడుప్పల్ సర్కిల్-10, ఉప్పల్ జోన్, MMCలో 10 పనుల కొరకు ప్రచురించబడినది. వివరాలను https://tender.telangana.gov.in/login.html వద్ద లాగిన్ అవ్వడం ద్వారా చూడవచ్చు. ఈవెంట్ల వివరాలు దిగువ వివరించబడినవి. **ఈవెంట్లు: 10 పనుల కొరకు మాత్రమే.** ప్రారంభ తేది: 24-08-2026న సా. 4.00గం. (2 పనులు), 25-08-2026న సా.04.00గం. (8 పనులు), డౌన్‌లోడ్ ముగింపు తేది: 27-08-2026న సా. 4.00గం. (2 పనులు), 01-09-2026న సా.4.00గం. (8 పనులు), బిడ్ల స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 27-08-2026న సా. 4.00గం. (2 పనులు), 01-09-2026న సా.4.00గం. (8 పనులు), ధరబిడ్ తెరుచు తేది: 27-08-2026న సా. 4.30గం., 01-09-2026న సా.4.30గం. (8 పనులు). **సంబంధిత అధికారి చిరునామా: శ్రీ కె.రమేష్ బాబు,** ఎగ్జిక్యూటివ్ ఇంజిర్, బోడుప్పల్ సర్కిల్-10, MMC, హైదరాబాద్. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://tender.telangana.gov. in/login.html వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజిర్, బోడుప్పల్ సర్కిల్-10, MMC.

DIPR- Ro.No.8584-PP/CL/ADVT/2026-27, తేది: 24-08-2026

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-1, హైదరాబాద్

(3వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్-500001)

OA No.205 ఆఫ్ 2026

DRT (ప్రొసీజర్) రూల్స్, 1993లోని రూల్ 5 లోని సబ్ రూల్ (2A)తో చదువబడే చట్టంలోని సెక్షన్ 19లోని సబ్ సెక్షన్ (4) క్రింద సమన్లు

ఇండియన్ బ్యాంక్
వర్సెస్
మెస్సర్స్ అయ్యప్ప వాటర్ ప్లాంట్

దిగువ వారికి

1) **మెస్సర్స్ అయ్యప్ప వాటర్ ప్లాంట్** , ఇంటి నం. 10-29/6/ఏ, 9వ వార్డు, భగత్ నగర్, తొర్రూర్, మహబూబాబాద్-506101.
2) **శ్రీమతి బానోత్ స్వరూప,** తండ్రి లాల్‌సింగ్, ఇంటి నం. 10-29/6/ఏ, 9వ వార్డు, భగత్ నగర్, తొర్రూర్, మహబూబాబాద్-506101 మరియు శ్రీమతి బానోత్ స్వరూప, డి.నం. 3-13, వెంకి తాండ, అన్నారం, కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ-506101.
3) **శ్రీ కుసునోత్ సుధాకర్,** తండ్రి బాబు, డి.నం. 3-16, వెంకి తాండ, అన్నారం, కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ-506101. మరియు **శ్రీ కుసునోత్ సుధాకర్,** ఇంటి నం. 10-29/6/ఏ, 9వ వార్డు, భగత్ నగర్, తొర్రూర్, మహబూబాబాద్-506101.

సమన్లు

OA No. 205 ఆఫ్ 2026, **24-08-2026**న గౌరవనీయ రిజిస్ట్రార్ సమక్షంలో లిస్ట్ చేయబడినది.

చట్టంలోని సెక్షన్ 19 (4) క్రింద సదరు దరఖాస్తు యొక్క సమన్లు/నోటీసు జారీ చేయుటకు గౌరవనీయ ట్రిబ్యునల్ సమ్మతిని వ్యక్తం చేసింది. ప్రస్తుత మరియు భవిష్యత్తు వడ్డీ మరియు ఇతర పరిహారాలతో సహా **రూ. 1,08,79,310.44** రుణం రాబట్టుకొనుటకు మీపై (OA) ఫైల్ చేయబడినది.

చట్టంలోని సెక్షన్ 19లోని సబ్ సెక్షన్ (4)కు అనుగుణంగా ప్రతివాదులైన మిమ్మల్ని దిగువ విధంగా ఆదేశించడం జరిగినది.

(i) కోరబడిన రిలీఫ్ ఎందుకు మంజూరు చేయబడలేదో మీకు సమన్లు పంపిణీ చేసిన 30 రోజుల్లోగా కారణం తెలియజేయగలరు;
(ii) ఒరిజినల్ దరఖాస్తు యొక్క సీరియల్ నం.3A క్రింద దరఖాస్తుదారుని ద్వారా నిర్దిష్టపరిచిన ఆస్తులు మరియు అస్సెట్స్ కాకుండా ఇతర అస్సెట్ల వివరాలు తెలియజేయగలరు;
(iii) ఆస్తుల అటాచ్‌మెంట్ కొరకు విచారణ పెండింగ్‌లో ఉన్న మరియు దరఖాస్తు పరిష్కారం కొరకు ఒరిజినల్ దరఖాస్తు యొక్క సీరియల్ నం. 3A క్రింద వెల్లడించిన సెక్యూర్డ్ అస్సెట్స్ లేదా సదరు ఇతర అస్సెట్లను విక్రయించుటకు లేదా వాటితో లావాదేవీలు నిర్వహించుటనుండి మీరు నిరోధించబడినారు;
(iv) ట్రిబ్యునల్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఒరిజినల్ దరఖాస్తు యొక్క సీరియల్ నం.3A క్రింద నిర్దిష్టపరిచిన లేదా ప్రకటించబడిన ఆస్తులు మరియు / లేదా ఇతర అస్సెట్స్‌పై కల్పించబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్‌పై ఏవేని అస్సెట్లకు సంబంధించి తన వ్యాపారానికి సంబంధించిన సాధారణ పద్ధతి మినహాయించి విక్రయంద్వారాగానీ, లీజు ద్వారాగానీ లేదా ఇతర విధంగాగానీ సదరు అస్సెట్లను మీరు బదిలీ చేయరాదు;
(v) వ్యాపారానికి సంబంధించిన సాధారణ పద్ధతిలో సెక్యూర్డ్ అస్సెట్స్ మరియు ఆస్తుల యొక్క అమ్మకంద్వారా రాబట్టుకున్న సేల్ ప్రొసీడ్స్ కొరకు ఖాతాకు మీరు జవాబుదారి అవుతారు మరియు సదరు అస్సెట్స్‌పై సెక్యూరిటీ ఇంటరెస్ట్ నిలువరించు బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలతో నిర్వహించబడు ఖాతా నందు సదరు సేల్ ప్రొసీడ్స్‌ను మీరు జమ చేయాలి.

దరఖాస్తుదారునికి సమర్పించే ఒక కాపీతో వ్రాతపూర్వక స్టేట్‌మెంట్‌ను ఫైల్ చేయుటకు మరియు **07-09-2026న ఉ. 10.30** గంటలకు రిజిస్ట్రార్ సమక్షంలో హాజరుకావల్సిందిగా కూడా మిమ్ములను ఆదేశించడమైనది. లేని యెడల మీ గైర్హాజరులో విచారణ చేపట్టి మరియు నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

24 ఆగస్టు, 2026న ఈ ట్రిబ్యునల్ యొక్క సీలు వేసి స్వయంగా నాచే ఇవ్వబడినది.

రిజిస్ట్రార్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-I, హైదరాబాద్

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

కృష్ణానగర్ శాఖ-14031
ప్లాట్ నం. 145, ఫేజ్-II, కమలాపురి కాలనీ, శ్రీనగర్‌కాలనీ రోడ్,
హైదరాబాద్, తెలంగాణ-500045

తాకట్టు డీడ్ క్రింద బ్యాంక్‌కు సెక్యూరిటీగా తాకట్టుపెట్టిన వాహనం అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన

దిగువ పట్టికలో తెలిపిన ప్రకారం రుణగ్రహీత (లు)/ హామీదారు (లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు మిగులు బకాయి రాబట్టుకొనుటకు బ్యాంక్/ సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టుపెట్టబడిన/ ఛార్జ్ చేయబడిన, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కృష్ణానగర్ శాఖ, సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన వాహనం " ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు " అక్కడ ఏమున్నదో అదే"** మరియు ఎటువంటి అవలంబన లేని ప్రాతిపదికన 29-09-2026న విక్రయించబడుతుందని ప్రత్యేకించి రుణగ్రహీత (లు)/ హామీదారు (లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. రుణగ్రహీత (లు)/ హామీదారు (లు), బకాయి మొత్తం వివరాలు, వాహనం సంక్షిప్త వివరణ, స్వాధీనతా రకం, రిజర్వుధర మరియు బయానా డిపాజిట్ కూడా దిగువ ఇవ్వబడింది.

రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) పేరు/ శాఖ	రాబట్టుకొను బకాయి	వాహనం సంక్షిప్త వివరాలు		రిజర్వు ధర బయానా డిపాజిట్ బిడ్ పెంపుదల మొత్తం	బయానా దాఖలు కొరకు ఖాతా వివరాలు
రుణగ్రహీత: శ్రీ గడ్డి చంద్రశేఖర్ A/c. no. 140316120000001 హామీదారు/లు: NA	మొత్తం బకాయి: 24-02-2026 నాటికి రూ. 11.40 లక్షలు మరియు తదుపరి వడ్డీ మరియు ఖర్చులతో	తయారీ మరియు మోడల్ రిజిస్టర్ నం. నమోదిత యజమాని ఛాసిస్ నం. ఇంజిన్ నం. రంగు తయారీ తేదీ రిజిస్ట్రేషన్ తేది ఇంధనం	FORCE TRAVELLER T1 DELIVERY VAN FM2.6 CR 3700(1+D) HR BS VI/08-2023 TS09UE1961 శ్రీ గడ్డి చంద్రశేఖర్ MC1E1DGAXRP003125 D71034589 White 2023 19.09.2023 Diesel	Rs.10,00,000/- Rs.1,00,000/- Rs.25,000.00/-	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కృష్ణానగర్ శాఖ 140311980050000 IFSC: UBIN0814032

ఇ-వేలం తేది/ సమయం : 29-09-2026న మ.12.00గం. నుండి సా. 4.00గం.వరకు | బయానా దాఖలుకు చివరి తేది : 28-09-2026న సా. 4.00గం.లోగా

ఆస్తుల తనిఖీ తేది & సమయం : 25-09-2026న ఉ. 10.00గం. నుండి సా. 5.00గం.వరకు (సంప్రదించండి. 8886880888, శ్రీనివాస్ రెడ్డి మేడిపల్లి)

నియమ నిబంధనలు: * బిడ్ దాఖలుకు ముందు వాహనం యొక్క కండీషన్ మరియు డాక్యుమెంటేషన్ గురించి తనిఖీ చేసుకొని మరియు సంతృప్తి చెందుట ఆసక్తిగల బిడ్డర్ల బాధ్యత. * వాహనం యొక్క మెకానికల్ కండిషన్, రోడ్డువర్తినెస్ లేదా ఓడోమీటర్ ఖచ్చితత్వం గురించి ఏ విధమైన వారంటీ లేదా గ్యారంటీ బ్యాంక్ ఇవ్వదు. బిడ్డర్లు పెండింగ్‌లో హోల్డ్స్, బ్లాక్ లిస్టింగ్ లేదా ట్యాక్స్ ఏరియర్స్ కలుపుకుని ఆర్టీవో రికార్డులను తప్పనిసరిగా స్వంతంగా పరిశీలించుకోవాలి. * కాగోరు బిడరు బిడ్ దరఖాస్తుతోసహా KYC డాక్యుమెంట్లను దాఖలు చేయాలి. * వేలం రిజర్వు ధర + ఒక పెంపుదల వద్ద ప్రారంభమౌతుంది. * బిడరు బిడ్ పెంపుదల యొక్క గుణకాలలో తమ ఆఫర్లను పెంచుకోవాలెను * ఇ-వేలం ముగిసిన తరువాత అత్యధిక బిడ్డు (రిజర్వు ధరకు పైన) దాఖలు చేసిన బిడరు గెలుపొందిన బిడరుగా ప్రకటించబడతారు. * అమ్మకం సెక్యూర్డ్ క్రెడిటార్ నిర్ధారణకు లోబడి గెలుపొందిన బిడరు పేరున ఖరారు చేయబడుతుంది. * గెలుపొందని బిడర్ల యొక్క బయానా వడ్డీ లేకుండా వాపసు చేయబడుతుంది. * గెలుపొందిన (H1) బిడరు బిడ్ మొత్తం (బయానా కలుపుకుని) వెంటనే లేదా మరుసటి పనిరోజులోగా చెల్లించాలి. మిగిలిన 75% అమ్మకం నిర్ధారణ 15 రోజులలోగా తప్పని సరిగా మిగిలిన అమ్మకం ప్రొసీడ్స్ చెల్లించాలి. * నిర్దిష్ట కాలవ్యవధిలోగా ప్రారంభ 25% లేదా బ్యాలెన్స్ 75% చెల్లించుటలో విఫలమైతే, డిపాజిట్ చేసిన అన్ని మొత్తాలు ఆటోమేటిక్‌గా జప్తుచేయుటకు దారి తీసుంది. అటువంటి కేసులలో బిడరు వాహనం లేదా జప్తుచేయబడిన నగదుపై ఎటువంటి క్లెయిమ్ కలిగి ఉండరు. * గెలుపొందిన బిడరు అతని/ఆమె పేరున యాజమాన్యత బదిలీ కొరకు వర్తింపు స్టాంపు డ్యూటీలు/ అదనపు స్టాంపు డ్యూటీ/ బదిలీ చార్జీలు, రిజిస్ట్రేషన్ ఖర్చులు, ఫీజులు మొదలైనటువంటి అవసరమైన ఖర్చులన్నీటిని భరించాలి. * ఎవరికైన చెందిన అన్ని చట్టబద్ధ/ చట్టబద్ధం కాని బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్లు, చార్జీలు, ఫీజులు మొIIవి చెల్లింపు పూర్తిగా గెలుపొందిన బిడరుది మాత్రమే బాధ్యత. * పూర్తి చెల్లింపు తవాత 7 రోజులలోగా రుణగ్రహీత ఖర్చుతో బ్యాంక్/ సీజర్ ఏజెన్సీ ఆవరణ నుండి వాహనాన్ని తొలగించాలి. * ఒక సారి బిడ్డరుకు వాహనం బట్వాడా చేసినప్పుడు ఏదేని ప్రమాదం, యాక్సిడెంట్ లేదా డ్యామేజ్ కొరకు బ్యాంక్ బాధ్యత వహించదు. * బ్యాంక్ పూర్తి అమ్మకం పరిహారం స్వీకరించిన మీదట నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (NOC) మరియు ఫారం 35 మాత్రమే ఏర్పాటు చేసుంది. * ఎటువంటి కారణం తెలియజేయకుండ ఏదేని దశలో మొత్తం వేలం ప్రక్రియ రద్దు చేయుటకు లేదా ఏదేని బిడ్ అంగీకరించు/ తిరస్కరించు హక్కును యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కలిగి ఉంటుంది. నియమ నిబంధనలు మార్చుటకు బ్యాంక్ హక్కును కలిగి ఉంటుంది. ఎటువంటి కారణం తెలియజేయకుండా ఇ-వేలం వాయిదా వేయు/ రద్దు చేయు లేదా నియమనిబంధనలు మార్చు పూర్తి హక్కును యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కలిగి ఉంటుంది. * అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు శాఖను సంప్రదించగలరు. లాగిన్ ఐడి & పాస్‌వర్డ్, డేటా అప్‌లోడింగ్ బిడ్ డాక్యుమెంట్స్ దాఖలు, ఆన్‌లైన్‌లో శిక్షణ/ ప్రదర్శన , ఇంటర్ సే బిడ్డింగ్ మొ.వాటిలో సహాయం కావల్సిన ఆసక్తిగల బిడరు సంప్రదించండి: https://www.bankeauctions.com, M/s. C1 India Pvt Ltd, టెలి: హెల్ప్‌లైన్ నం.7291981124/25/26 మొబైల్ నం.: 9948182222, శ్రీ ధరణి కృష్ణ, హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి: dharani.p@c1india.com & support@bankeauctions.com.

తేది: 24-08-2026, ప్రదేశం: హైదరాబాద్ — శాఖ హెడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రజాసంక్షేమం, అభివృద్ధే ధ్యేయం

- ధరణి సమస్యలకు 'భూ భారతి'తో శాశ్వత పరిష్కారం
- తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో భూ రీసర్వే
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- ఆది వరాహ స్వామి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి

కమాన్‌పూర్ మండలంలో కొత్తగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

మంథని/కమాన్‌పూర్, ఆగస్టు 24 (విజయక్రాంతి): ప్రజా సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తోందని పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలో రూ.75 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను ఇప్పటికే విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. సంక్షేమంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అమల్లోకి తెచ్చిన ధరణి పోర్టల్ వల్ల రైతులు, భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని మంత్రి పేర్కొన్నారు. ఈ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం 'భూ భారతి' వ్యవస్థను తీసుకువస్తోందని చెప్పారు. పారదర్శక సేవలు అందించేందుకు భూ రీసర్వేను దశలవారీగా చేపడుతున్నామని, మొదటి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి సర్వే నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కమాన్ పూర్ పర్యటన సందర్భంగా స్థానికంగా నిర్వహించిన ఆది వరాహ స్వామి జయంతి ఉత్సవాల్లో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఆర్డీవో సురేష్, తహసీల్దార్ వాసంతి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, పలువురు ప్రజాప్రతినిధులు, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

గంగాపురి 33/11 కేవీ సబ్‌స్టేషన్ ప్రారంభం

మంథని పట్టణంలోని గంగాపురిలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మంత్రి శ్రీధర్ బాబు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మంథని పట్టణం, పరిసర ప్రాంతాల ప్రజలకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఆపరేషన్ పర్యవేక్షక ఇంజనీర్ వి. గంగాధర్, మంథని ఆపరేషన్ డీఈ వి. ప్రభాకర్, పెద్దపల్లి యూజీసీబీ అండ్ కన్స్ట్రక్షన్ డీఈ కె. శ్రీనివాస్ రెడ్డి, కన్స్ట్రక్షన్ ఏడీఈ ఎం సత్యనారాయణ, మంథని కన్స్ట్రక్షన్ ఏఈఈ బి రాజ్, కరీంనగర్ సివిల్ ఈఈ కె శ్రీనివాస్, పెద్దపల్లి సివిల్ ఏడీఈ ఎ. జయ భారతి, ఆపరేషన్ ఏడీఈ వి. వెంకటనారాయణ, ఆపరేషన్ ఏఈ కె. సాయి తదితరులు పాల్గొన్నారు.

వివరాలివ్వకుండా కేంద్రంపై నెపమా?

- సీఎం రేవంత్ యూఎస్‌లో ఎవరిని కలవాలనుకున్నారు?
- ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే
- బీజేపీ రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు

హైదరాబాద్ ఆగస్టు 24 (విజయక్రాంతి): సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు సంబంధించి సరైన వివరాలు వెల్లడించకుండా, అనుమతి నిరాకరణపై కేంద్ర ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం తగదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు పేర్కొన్నారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. యూఎస్ పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించిన నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. గతంలో రేవంత్ రెడ్డి రెండుసార్లు అమెరికాకు, లండన్, సింగపూర్ వెళ్లినప్పుడు అడ్డుకోని వారు ఇప్పుడు ఎందుకు అనుమతి నిరాకరించారో గ్రహించాలన్నారు. యూపీఏ హయాంలో చంద్రబాబు, కేసీఆర్, మాయావతి, తరుణ్ గగోయ్, అర్జున్‌ముండాతో పాటు మరికొందరు నేతల విదేశీ పర్యటనలకు అనుమతి నిరాకరించారని గుర్తు చేశారు. పేపర్లు సరిగ్గా లేకపోవడం, సరైన కారణాలు చెప్పకపోవడం, ఎవరిని కలుస్తున్నారో స్పష్టత ఇవ్వకపోవడంతో వారికి అనుమతివ్వలేదని పేర్కొన్నారు. ఇది విదేశాంగ శాఖ నియమావళి ప్రకారమే జరుగుతుందని, దేశానికి వ్యతిరేకంగా ఎవరినైనా కలుస్తున్నారా? అనే అనుమానం ఉన్నప్పుడు ప్రభుత్వ నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తుందని తెలిపారు. రేవంత్ విషయంలోనూ అదే జరిగిందన్నారు. యూఎస్‌లో ఎవరిని కలవాలనుకున్నారు?ఎందుకు? అనే విషయాన్ని ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

మోదీకి అన్ని రాష్ట్రాలూ సమానమే

ప్రధాని మోదీకి గుజరాత్ అయినా, తెలంగాణ అయినా దేశంలోని ఏ రాష్ట్రమైనా సమానమేనని, 'సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్'తోనే కేంద్రం ముందుకెళ్తోందని చెప్పారు. తెలంగాణ అభివృద్ధి చెందిందంటే అది మోదీ, కేంద్ర ప్రభుత్వం వల్లేనని స్పష్టం చేశారు. జాతీయ రహదారులు, వరంగల్ ఎయిర్‌పోర్టు, వరంగల్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లను ఇచ్చింది కేంద్రమేనని పేర్కొన్నారు.

అధిష్ఠానం కన్ను అందరిపై ఉంది!

(మొదటి పేజీ తరువాయి)

సుదీర్ఘ చరిత్ర కలిగిన జాతీయ పార్టీ అని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం, పార్టీ పూర్తి క్రమశిక్షణతో ప్రజా సంక్షేమ మే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. పార్టీ అంతర్గత విషయాలు, ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలపై స్పందిస్తూ పార్టీలో ఎవరెవరు ఏవిధమైన కార్యకలాపాలు సాగిస్తున్నారో కాంగ్రెస్ హైకమాండ్ ఎప్పటికప్పుడు గమనిస్తోందని, క్రమశిక్షణ తప్పితే అధిష్ఠానం చూస్తూ ఊరుకోదని పరోక్షంగా హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై మంత్రి శ్రీధర్‌బాబు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ పర్యటనను కేంద్రం అడ్డుకోవడం అన్యాయం అన్నారు. తెలంగాణ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఆనాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లండన్‌లో చదువుకుని దేశానికి దిశానిర్దేశం చేశారని, అదే తరహాలో ప్రపంచ ప్రఖ్యాత వర్సిటీలను తెలంగాణకు రప్పించి, రాష్ట్రంలో వందలాది మంది అంబేద్కర్‌లను తీర్చిదిద్దాలన్నదే సీఎం ఆలోచన అని వివరించారు. అలాంటి ఉన్నతమైన లక్ష్యంతో అమెరికా విశ్వవిద్యాలయాలతో ఒప్పందాలు, చర్చల కోసం వెళ్లాలనుకున్న ముఖ్యమంత్రిని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఏ కారణంతో అడ్డుకుందో ప్రజలకు సమాధానం చెప్పాలని నిలదీశారు.

కొండా సురేఖ చేరికపై పార్టీ నిర్ణయం

- కాంగ్రెస్‌కు ఆగస్టు సంకోభం
- బీజేపీ ఎంపీ డీకే అరుణ

హైదరాబాద్, ఆగస్టు 24 (విజయక్రాంతి): కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగిస్తే కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరుతారని ప్రచారం జరుగుతుందని, ఆమెను పార్టీలోకి తీసుకోవాలా, వద్దా? అని పార్టీ నిర్ణయం తీసుకుంటుందని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌కు ఆగస్టు సంక్షోభం ఉందని.. ఎవరిని గద్దె దించి ఎవరిని పీఠం ఎక్కిస్తారో? ఎవరి గద్దె ఎవరు కూల్చుతారో చూడాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన రద్దుకు సంబంధించి ఏం జరిగిందో ఆయనకు అన్నీ తెలుసన్నారు. పాస్ పోర్టుకు కూడా క్లియరెన్స్ ఉండాలన్నారు. బీజేపీ జాతీయ నూతన కమిటీ అంశంపై ఆమె మాట్లాడుతూ.. ఎవరినైనా ఒక బాధ్యత నుంచి తప్పించారంటే దానికంటే మంచి బాధ్యత ఇస్తారేమో? అని పేర్కొన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ జనరల్ సెక్రెటరీగా లేరు.. మంత్రి అయ్యాక పార్టీ బాధ్యత ఉండదన్నారు. తాను ఎంపీ అయ్యాక సమయం సరిపోక కర్ణాటక ఇంచార్జి పదవిని వదిలేశానన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలమంతా కలిసే ఉన్నామని ఆమె స్పష్టం చేశారు. ఈసారి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ టికెట్‌ను స్థానికులు అడుగుతున్నారని, పార్టీ కోసం కమిట్‌మెంట్‌తో పనిచేసే నాయకులకే అవకాశాలు వస్తాయన్నారు.

ఏమిటీ వివక్ష?

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. బీజేపీ నాయకులు విచక్షణ కోల్పోయి ప్రభుత్వంపై, అధికారిక పర్యటనపై తప్పుడు ప్రకటనలు చేశారు. బీజేపీ వైఖరిపై రాజకీయ అంశాలను నేను ప్రస్తావించదలచు కోలేదు. ఇది రెండు ప్రభుత్వాలకు సంబంధించిన అంశం. అమెరికా పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలను విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖకు సమర్పించాం. రాజకీయపరమైన నిర్ణయాలతో పర్యటనను తిరస్కరిస్తున్నామని చెప్పారు. ఆ రాజకీయ కారణాలు ఏమిటో ప్రధాని మోదీ చెప్పాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. తన అధికారిక పర్యటనపై బీజేపీ నేతలు కేంద్రానికి అవాస్తవాలు చెప్పి తప్పుదోవ పట్టించారని సీఎం మండిపడ్డారు.

గుజరాత్ సీఎంకు ఎలా అనుమతిచ్చారు..?

వైబ్రంట్ గుజరాత్ అని పెట్టుబడుల కోసం ఆగస్టు 17 నుంచి 28 వరకు అమెరికా, కెనడాలలో గుజరాత్ ముఖ్యమంత్రి పర్యటించారని, ఈ పర్యటనకు గుజరాత్ ముఖ్యమంత్రిని అనుమతించిన కేంద్రం, తెలంగాణ రైజింగ్ 2047లో భాగంగా అమెరికాలో పర్యటించాలనుకుంటే తమను అడ్డుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి దుయ్యబట్టారు. గుజరాత్ సీఎం అమెరికాలో ర్యాలీలు చేశారని, పెట్టుబడుల కోసం ఎనిమిది రోజులు అక్కడే ఉన్నారని సీఎం గుర్తు చేశారు. 'నా విదేశీ పర్యటనలో విషయం లేదనుకుంటే ఇంగ్లాండ్‌కు ఎందుకు అనుమతి ఇచ్చారు? అమెరికాకు ఎందుకు తిరస్కరించారు? మహాత్మాగాంధీ, అంబేద్కర్ ఇంగ్లాండ్‌లో చదువుకుని దేశానికి దార్శనికులుగా మారారు. ఆర్థికంగా వెనకబడిన వారు విదేశాల్లో చదువుకునే పరిస్థితి ఉండదు. విదేశీ చదువులను, క్రీడలను ఇక్కడికి తీసుకురావాలని మేం ప్రయత్నిస్తున్నాం. ఇందుకు విదేశీ పర్యటనలు ఉపయోగపడుతాయని భావించాం. ప్రధాని ఇంకా గుజరాతీగానే వ్యవహరిస్తున్నారు తప్ప భారత ప్రధానిగా వ్యవహరించడం లేదు ' అని విమర్శించారు.

తెలంగాణకు అవమానం..

'నా విదేశీపర్యట అడ్డుకోవడమంటే.. రేవంత్‌రెడ్డికి వ్యక్తిగతంగా జరిగిన అవమానం కాదు. ఇది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అన్యాయం. ఇది రాజకీయ వివక్షనే. దీనిని రాజకీయాలకు అతీతంగా ఖండించాల్సిన అవసరం ఉంది. గుజరాత్ అభివృద్ధికి ఇబ్బంది కలుగుతుందనే నా పర్యటనను కేంద్రం అడ్డుకుంది తెలంగాణ ముఖ్యమంత్రి పర్యటనను కేంద్రం అడ్డుకోవడమంటే తెలంగాణ అభివృద్ధిని వ్యతిరేకించడమే. కేంద్రం వైఖరి చూస్తోంటే స్పష్టంగా తెలంగాణపై వివక్ష కనిపిస్తోంది. మా ఎంపీలు ఈ అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావిస్తారు. మేమంతా కేంద్రం వైఖరిని ముక్త కంఠంతో ఖండిస్తున్నాం. ఇది ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం' అని సీఎం విమర్శించారు.

తన పర్యటను అడ్డుకోవడంపై ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, పార్టీ శ్రేణులతోపాటు విద్య, క్రీడల విధానాలు, పెట్టుబడులు విధానాన్ని ప్రోత్సహించడం ద్వారా యువతకు మేలు కులుగుతుందని నమ్మే వారంతా తప్పుపట్టారని సీఎం తెలిపారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు గుజరాత్‌కు సపోర్టు చేస్తారా..? తెలంగాణ అభివృద్ధికి సహకరిస్తారా..? అనేది తేల్చుకోవాలని సీఎం హితవు పలికారు.

పెట్టుబడులపై ఆవేదన..

'విదేశీపర్యటకు సంబంధించి ముఖ్యమంత్రి సరైన వివరాలు ఇవ్వలేదని మాట్లాడుతున్నారు. ఇది అధికారిక పర్యటన. మా కార్యక్రమాలు అన్నీ భారత రాయబార కార్యాలయం పర్యవేక్షణలో జరుగుతాయి. ఇది చాటుమాటుగా జరిగే వ్యవహారం కాదు. అన్ని వివరాలను విదేశీ వ్యవహారాల శాఖకు అందించాం. తెలంగాణ అంటే మోదీకి వివక్ష.. చిన్న చూపు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేందుకు గుజరాతీ నాయకత్వం చేస్తున్న కుట్ర. రాజకీయ పార్టీల మధ్య సిద్ధాంత వైరుధ్యాలు ఉండొచ్చు కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాలు ఉండాలి. కేంద్రం వైఖరి సత్సంబంధాలను దెబ్బతీసేలా ఉంది. ప్రధాని మోదీ, బీజేపీ ముఖ్యమంత్రులు విదేశీ పర్యటనలకు వెళ్లొచ్చు కానీ తెలంగాణ సీఎంగా నా పర్యటనను అడ్డుకుంటారట. కేంద్రం వైఖరితో తెలంగాణకు రావాల్సిన పెట్టుబడులు రాకుండా పోతాయన్నదే మా ఆవేదన. తెలంగాణ అభివృద్ధి కోసం కచ్చితంగా కేంద్రంపై ఒత్తిడి తెస్తాం' అని సీఎం తెలిపారు.

మోదీ పాక్‌కు వెళ్లొచ్చా..?

నరేంద్ర మోదీ ప్రధానిగా పాకిస్తాన్ వెళ్లి.. ఆయన మిత్రుడితో కలిసి బిర్యాని తినిరాలేదా..? మేం మాత్రం పెట్టుబడుల కోసం అమెరికా వెళ్లకూడదా..? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు హరీశ్ రావు, కేటీఆర్, కవిత పిల్లలు విదేశాల్లో చదవుకుంటున్నారని, వారి అమెరికా పర్యటలకు కేంద్రం అనుమతులు ఇస్తోందన్నారు. సీఎంగా నా పర్యటనకు మాత్రం అనుమతి ఇవ్వడం లేదు' అని అన్నారు. తాను హార్వర్డ్ యూనివర్సిటీలో చదివానని, ఒప్పందాల విషయంలో అమెరికా నుంచి తనకు ఆహ్వానం ఉందని తెలిపారు. మోదీ ప్రధాని అయ్యాక ప్రజాస్వామ్యం సన్నగిల్లిందని, నిరంకుశత్వం పెరిగిందన్నారు. మోదీ వైఖరి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతమని, ఆయన వైఖరితో కేంద్ర, రాష్ట్ర సంబంధాలు దెబ్బతింటున్నాయని విమర్శించారు.

నాటిన ప్రతి మొక్కనూ కాపాడుకోవాలి

- ప్రత్యేక వనమహోత్సవాన్ని ప్రజా ఉద్యమంగా చేపట్టాలి
- రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్, ఆగస్టు 24 (విజయక్రాంతి): నాటిన ప్రతి మొక్కనూ భవిష్యత్ తరాలకు ప్రాణవాయువును అందించే జీవనదాతగా భావించి, పసిపాపను పొత్తిళ్లలో పెట్టుకుని కాపాడుకున్నంత అపురూపంగా వాటిని సంరక్షించాలని మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సెప్టెంబర్ చివరి నాటికి ఎలాగైనా నిర్దేశించుకున్న లక్ష్యాన్ని పూర్తిచేసేలా పకడ్బందీ కార్యాచరణను చేపట్టాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 25న నిర్వహించనున్న 'ప్రత్యేక వనమహోత్సవం' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లాల అటవీ అధికారులతో సోమవారం మంత్రి కొండా సురేఖ సన్నాహక సమావేశం నిర్వహించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసం నుంచి కొండా సురేఖ జూమ్ వేదిక ద్వారా సమావేశంలో పాల్గొని, జిల్లాల వారీగా చేపట్టిన ఏర్పాట్లు, పురోగతిపై సమీక్షించారు. 2026 వనమహోత్సవ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 16.06 కోట్ల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా, 23 ఆగస్టు 2026 నాటికి 9.06 కోట్ల మొక్కలను నాటినట్లు అటవీ ఉన్నతాధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, రైతులు, స్థానిక ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజ సంస్థలు తదితర అన్ని వర్గాల సహకారంతో ప్రత్యేక వన మహోత్సవాన్ని ప్రజా ఉద్యమంగా చేపట్టాలని సూచించారు. మీడియా ప్రతినిధులను కూడా వనమహోత్సవంలో భాగస్వాములను చేసి, మొక్కలు నాటడం, వాటి సంరక్షణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీని సంప్రదించి వారి అవసరాలకు అనుగుణంగా మొక్కలను సరఫరా చేయాలని, జలాశయాల కట్టలపై అనువైన మొక్కలను నాటి సంరక్షించాలన్నారు. రైతులకు, గౌడ సామాజిక వర్గానికి వారి వారి అవసరాల మేరకు మొక్కలను పంపిణీ చేయాలన్నారు. దేవాలయాలు, దేవాలయ భూముల్లో విస్తృతంగా మొక్కలు నాటాలన్నారు. జిల్లా కలెక్టర్లు, డీఎఫ్ఓలు పరస్పర సమన్వయంతో వ్యవహరిస్తూ లక్ష్యాలను సాధించాలని దిశానిర్దేశం చేశారు.

7 నుంచి అసెంబ్లీ

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టులకు భూసేకరణను పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. భూసేకరణను నిర్లక్ష్యం చేస్తే ప్రాజెక్టులు ఎప్పటికీ పూర్తికావన్నారు. భూసేకరణ, ఆర్అండ్ఆర్ నిధులను వెంటనే మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ప్రతి ఎమ్మెల్యే, నాయకుడూ తమ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టిసారించాలని సీఎం ఆదేశించారు. సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమైన వారిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, విప్‌లు ఆది శ్రీనివాస్, రామచంద్ర నాయక్, బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, వీర్లపల్లి శంకర్, ప్రేమ్‌సాగర్‌రావు, నవీన్ యాదవ్, మట్టా రాగమాయి, మందుల సామేల్, వేడ్మ బొజ్జు, కోరం కనకయ్య, కాంతారావు, రామ్‌దాస్ నాయక్, కడియం శ్రీహరి, డాక్టర్ సంజయ్, బత్తుల లక్ష్మారెడ్డి, మనోహర్‌రెడ్డి, తెల్లం వెంకట్‌రావు, నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, మురళినాయక్, యశస్వినీరెడ్డి, ఎంపీలు కడియం కావ్య, రఘువీర్‌రెడ్డి, అనిల్ కుమార్‌యాదవ్, వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తదితరులున్నారు.

జీవో 97ను రద్దు చేయాలి: మాజీ ఎంపీ వినోద్

హైదరాబాద్, ఆగస్టు 24 (విజయక్రాంతి) : పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకొస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 97ను వెంటనే రద్దు చేయాలని మాజీ ఎంపీ బీ.వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను కొనసాగిస్తూనే స్కిల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేయొచ్చన్నారు. స్కిల్ యూనివర్సిటీ చట్టం, జీవో 97 పరస్పర విరుద్ధంగా ఉన్నాయని ఆరోపించారు. ప్రస్తుతం ఆ యూనివర్సిటీకి ఏఐసీటీఈ గుర్తింపు కూడా లేదన్నారు. రాష్ట్ర సాంకేతిక విద్యామండలి పరిధిలోనే పాలిటెక్నిక్ వ్యవస్థను కొనసాగించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే అధికారులతో సమీక్ష నిర్వహించి జీవో 97ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఉమ్మడి మెదక్ జిల్లా పీఏసీ సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, చిత్రంలో మంత్రి రాజనర్సింహ, నాయకులు

వంద సీట్లతో మళ్లీ అధికారంలోకి వస్తాం

- పార్టీకోసం కష్టపడిన వారికి ప్రాధాన్యత
- మెదక్ కాంగ్రెస్ ఖిలా
- పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్

మెదక్, ఆగస్టు 24(విజయ క్రాంతి) : వచ్చే ఎన్నికల్లో 100 సీట్లతో అధికారంలోకి వస్తామని పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన మెదక్ పీఏసీ సమావేశానికి మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, సిద్దిపేట డీసీసీ అధ్యక్షుడు పూజల హరికృష్ణ, మాజీ మంత్రి చంద్రశేఖర్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కార్యకర్తల ఆవేదనను అర్థం చేసుకుంటామని, పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. పార్టీని నమ్ముకున్న పాత నేతలకు 70 శాతానికి పైగా పదవులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మెదక్ కాంగ్రెస్ పార్టీకి ఖిల్లాగా మారుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అర్హత కలిగిన ప్రతి పేదవాడి ఓటు హక్కును కాపాడేందుకు ఎస్ఐఆర్ ప్రక్రియలో పార్టీ శ్రేణులు చురుకుగా పనిచేశాయని తెలిపారు.2002 నిబంధన పేరుతో అర్హులైన వారి ఓటు హక్కును తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దేశం ఆశ్చర్యపోయేలా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.న్యాయంగా అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు అందిస్తున్నామని, తెలంగాణలో ఏ ఒక్క నిరుపేద కూడా ఇల్లు లేకుండా ఉండకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పేదలకు చేరువలో వైద్యం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఆయన విమర్శలు చేశారు. రఘునందన్‌రావును ఉద్దేశించి కేంద్ర ప్రభుత్వం ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందో చెప్పాలని ప్రశ్నించారు. జెన్జీ ఉద్యమం ప్రధాని మోదీ ప్రభుత్వానికి చెంపపెట్టు వంటిదని వ్యాఖ్యానించారు.సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలను కొందరు పనిగా పెట్టుకున్నారని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. సోషల్ మీడియాపైనే ఆధారపడుతున్న కేటీఆర్ రాజకీయంగా అదే గాలిలో కొట్టుకుపోతారని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛ ఎక్కువగా ఉంటుందని, అయితే హద్దులు దాటి మాట్లాడితే పార్టీ ఉపేక్షించదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్పై విమర్శలు చేస్తూ, దళితుడిని అర్ధరాత్రి డిప్యూటీ సీఎం పదవి నుంచి తొలగించిన చరిత్ర ఆ పార్టీదేనని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మళ్లీ 100 సీట్లతో అధికారంలోకి వస్తుందని మహేష్ కుమార్ గౌడ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజలు కాంగ్రెస్ పాలన పట్ల సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు.

ఓట్ల తొలగింపు కుట్ర

- మీనాక్షి నటరాజన్

హైదరాబాద్, ఆగస్టు 24 (విజయక్రాంతి): తెలంగాణలో ఓట్ల తొలగింపు కుట్ర జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షినటరాజన్ ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన జూమ్ సమావేశంలో ఏఐసీసీ ఇన్‌చార్జ్ కార్యదర్శి సచిన్‌సావంత్, డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, బీఎల్ఏలు పాల్గొన్నారు. మీనాక్షి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్‌ను అడ్డుపెట్టుకొని బీజేపీ ఓట్ల తొలగింపు రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. తెలంగాణలో గత ఎన్నికల్లో మనం 2 శాతం ఓట్లతోనే గెలిచామని, ఇప్పుడు లక్షల ఓట్లను మాయం చేస్తున్నారని, ఇది చాలా ప్రమాదకరమైన అంశమని తెలిపారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ సీరియస్‌గా పనిచేయాలని, ఒక్క ఓటు కూడా నష్టపోవొద్దని ఆమె తెలిపారు. సర్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు చాలా చురుకుగా పాల్గొనాలి.. ఎక్కడా చిన్న నిర్లక్ష్యం కూడా ఉండొద్దని పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. 27వ తేదీన జరిగే ఓటర్ గ్రామ సభలు చాలా కీలకమన్నారు. బీఎల్ఏ సమగ్రడేటాతో గ్రామ సభలల్లో పాల్గొని ప్రతిఓటును పరిశీలించాలన్నారు. మండల కమిటీలను ఈ నెలాఖరులోగా వేయాలని, సహకార సంఘాల కమిటీల ప్రతిపాదనలు పూర్తి చేయాలని సూచించారు.